ః “ శ్రీమద్భగవద్గీత ” – శ్రీ అన్నమాచార్య సంకీర్తన – 15.01.2021 ః

01. పల్లవి : ముద్దుగారే యశోద ముంగిట ముత్తెము వీడు ।
తిద్దరాని మహిమల దేవకీ సుతుడు ॥ ॥ ముద్దుగారే ॥

02. చరణం : అంత నింత గొల్లెతల అరచేతి మాణికము ।
పంతమాడే కంసుని పాలి వజ్రము ।
కాంతుల మూడు లోకాల గరుడ పచ్చ పూస ।
చెంతల మాలోనున్న చిన్ని కృష్ణుడు ॥ ॥ ముద్దుగారే ॥

03. చరణం : రతికేళి రుక్మిణికి రంగుమోవి పగడము ।
మితి గోవర్ధనపు గోమేధికము ।
సతమై శంఖచక్రాల సందుల వైడూర్యము ।
గతియై మమ్ము గాచే కమలాక్షుడు ॥ ॥ ముద్దుగారే ॥

04. చరణం : కాళింగుని తలలపై కప్పిన పుష్యరాగము ।
ఏలేటి శ్రీ వేంకటాద్రి ఇంద్రనీలము ।
పాల జలనిధిలోన పాయని దివ్యరత్నము ।
బాలుని వలె తిరిగీ పద్మనాభుడు ॥ ॥ ముద్దుగారే ॥

\- - -